భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్తుకు నిదర్శనం

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

తెలుగు దినపత్రిక

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 261 గురువారం , అక్టోబర్ 22, 2026 , పేజీలు - 12 వెల : 1 /-

పోలీస్ శాఖలో 7,437 పోస్టుల భర్తీకి
అనుమతి ఇచ్చాం

●శాంతి భద్రతలు బాగుంటేనే రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

●అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

●అమరవీరులకు నివాళులర్పించిన సీఎం

●మహిళల భద్రతకు ప్రాధాన్యం

హైదరాబాద్ : ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నివాళు లర్పించింది. వారి కుటుంబాలకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పోలీస్ అమరవీరుల కుటుంబా లకు అందించే పరిహారాన్ని భారీగా పెంచామని వెల్లడించారు. 2028 నాటికి పోలీస్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో మహిళా భద్రత, డ్రగ్స్ గంజాయి సైబర్ నేరాల కట్టడి, కల్తీ ఆహారంపై ప్రభుత్వ చర్యలపై సీఎం వివరాలు వెల్లడించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీస్ స్మారక పరేడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్‌తోపాటు పోలీస్ ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను స్మరించుకుంటూ రూపొందించిన 'అమరులు వారు' పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అమరులకు నివాళి అర్పించిన అనంతరం ప్రసంగించిన సీఎం,

మిగతా 2లో...

తెలంగాణకు బీసీ సీఎం..
కానీ ఇప్పుడే కాదు

●బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదన్న మహేశ్ గౌడ్

●రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసం

●కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్య

హైదరాబాద్ : తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

మిగతా 2లో...

ఆ 5 గంటలు విద్యుత్
వినియోగం తగ్గించండి!

హైదరాబాద్: ఎల్‌నినో కారణంగా తెలంగాణలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిపోతోంది. ఉష్ణోగ్రతలు, ఉక్కపోతను తట్టుకునేందుకు ప్రజలు ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు విపరీతంగా వాడుతున్నారు. అయితే ఒకపక్క వ్యవసాయానికి, మరోపక్క తపరిశ్రమలు, గృహ అవసరాలను సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరా చేస్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వీ పాటిల్ తెలిపారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వినియోగదారులు విద్యుత్‌ను ఎలా పొదుపుగా వినియోగించాలో ఆయన వివరించారు.

మిగతా 2లో...

తాగునీటి కోసం వెయ్యి క్యూసెక్కుల
నీటి విడుదల

●పాలమూరు-రంగారెడ్డి-నార్లాపూర్ నుంచి ఎల్లూరు జలాశయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నీరు విడుదల చేశారు.

●తాగునీటి కోసం వెయ్యి క్యూసెక్కులను వినియోగిస్తామని తెలిపారు.

●లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నాం

పాలమూరు: పాలమూరు-రంగారెడ్డి-నార్లాపూర్ నుంచి ఎల్లూరు జలాశయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నీరు విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్లు కాలయాపన చేసి మతి లేకుండా మాట్లాడుతున్నారని,

మిగతా 2లో...

ఏపీలో 19 మున్సిపాలిటీల
ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

● నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారంటూ వైసీపీ పిటిషన్

● అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను నిలిపివేయాలని సుప్రీం ఉత్తర్వులు

● సుప్రీంకోర్టు సూచనలతో ఎస్ఈసీ కీలక నిర్ణయం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో 19 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది

మిగతా 2లో...

'జాతీయ భద్రతను పరిరక్షించడంలో
కేంద్రం విఫలం'

● మణిపూర్ హింసాకాండపై కాంగ్రెస్

●కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

●శాంతిభద్రతలను కాపాడటంలో, జాతీయ భద్రతను రక్షించడంలో బీజేపీ ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

మణిపూర్: మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై కాంగ్రెస్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. వ్యూహాత్మకంగా కీలకమైన సరిహద్దు రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో, రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంలో, జాతీయ భద్రతను రక్షించడంలో బీజేపీ విఫలమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఇటీవల నలుగురు అమాయక పౌరులు హత్యకు గురికావడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మే 2023 నుంచి ఇప్పటివరకు 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 24,530 మంది సహాయక శిబిరాల్లో దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించేందుకు కేంద్రం తీసుకున్న చర్యలపై ప్రధానమంత్రి

మిగతా 2లో...

2029 డిసెంబర్ 31 నాటికి
భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చమే మా లక్ష్యం

దిల్లీ: 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అమిత్ షా పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల భవిష్యత్ తరాలు నాశనం కావడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని తెలిపారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు కూడా డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా ఆర్థిక సాయం అందుతోందని

మిగతా 2లో...

హైదరాబాద్‌లో
దుర్గామాత నిమజ్జనాలు

- నగరవ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, అక్టోబర్ 21: నగరంలో దుర్గామాత విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించారు. పలు ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్‌నుదారిమళ్లిస్తున్నారు.పీపుల్స్ ప్లాజా, గార్డెన్ పాయింట్, జలవిహార్, సంజీవయ్య పార్క్ బేబీ పాండ్స్ వద్ద విగ్రహాల నిమజ్జనాలకు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో పంజాగుట్ట, రాజ్‌భవన్ వైపు నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్‌కు వచ్చే వాహనాలను ఇతర మార్గాల్లోకి మళ్లిస్తున్నారు. వి.వి. విగ్రహం వద్ద ట్రాఫిక్‌ను నిరంకారి జంక్షన్ వైపు పంపిస్తున్నారు. ఇక్బాల్ మినార్ వైపు సాధారణ వాహనాలకు అనుమతి నిరాకరించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాల వాహనాలకు మాత్రమే

మిగతా 2లో...

'రప్పా రప్పా' అంటూ
రౌడీయిజం చేస్తే సహించం

●శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి: సీఎం చంద్రబాబు

●పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

●శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ దేశానికే ఆదర్శం కావాలని పిలుపు?

●రాజకీయ ముసుగులో నేరాలు, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో అరాచకాలు, రౌడీయిజం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, అదే సమయంలో బాధితులకు పూర్తి భరోసా లభించాలని ఆయన ఆకాంక్షించారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో నేడు నిర్వహించిన 'పోలీస్ అమరవీరుల

మిగతా 2లో...

ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని
తిప్పికొడతాం

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కలిసి దేశవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తూ, నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరో పించారు. న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా వారి చర్యలు ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో

మిగతా 2లో...

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన
అభ్యర్థి ఖరారు

వరంగల్ జిల్లా: వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిని ఖరారు చేసింది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను తమ అభ్యర్థిగా పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

ఏపీలో 19 మున్సిపాలిటీల....

. దీంతో ఈ మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ నిలిచిపోయాయి.రాష్ట్రంలో అధికార పక్షం వేధింపుల కారణంగా పలు ప్రాంతాల్లో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారని, వారిని అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారని, గడువు పొడిగించి తగిన రక్షణ కల్పించాలని పిటిషన్‌లో కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం, ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడం రాజ్యాంగ మౌలిక సూత్రమని స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో, వైసీపీ చేసిన ఫిర్యాదులను, సమర్పించిన ఆధారాలను కేసుల వారీగా పరిశీలించి అక్టోబర్ 22వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించవద్దని స్పష్టం చేసింది. అక్టోబర్ 25న తుది జాబితాను విడుదల చేయాలని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని ఎస్ఈసీ తన ప్రకటనలో తెలియజేసింది.

హైదరాబాద్‌లో....

అనుమతి కల్పిస్తున్నారు. పాత పోలీస్ స్టేషన్ సైఫాబాద్ వద్ద వాహనాలను రవీంద్ర భారతి, మాసాబ్‌ట్యాంక్ వైపు మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్ బడా గణేశ్ లేన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వాహనాల రాకపోకలను నిలిపివేశారు.అప్పర్ ట్యాంక్?బండ్ నుంచి వచ్చే వాహనాలను లిబర్టీ వైపు మళ్లిస్తున్నారు. లిబర్టీ నుంచి సెక్రటేరియట్ జంక్షన్ వైపు సాధారణ వాహనాలకు అనుమతి ఉండదు. నల్లగుట్ట బ్రిడ్జ్, పీవీ మార్గ్ వైపు నుంచి వచ్చే ట్రాఫిక్‌ను మినిస్టర్ రోడ్డు వైపు మళ్లిస్తున్నారు. రాణిగంజ్, మినిస్టర్ రోడ్డు నుంచి నెక్లెస్ రోడ్డు వైపు వచ్చే వాహనాలకు కూడా ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నారు. సెక్రటేరియట్ జంక్షన్ పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు పలు చోట్ల మళ్లింపులు చేపట్టారు. నిమజ్జన కార్యక్రమాలకు వచ్చే భక్తులు, నగర ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడంతో పాటు ట్రాఫిక్ పోలీసుల సూచనలు, ఆదేశాలను పాటించాలని కోరుతున్నారు. నిమజ్జన ప్రాంతాల పరిసరాల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వాహనదారులు సహకరించి ట్రాఫిక్ నియంత్రణకు తోడ్పడాలని అధికారులు సూచిస్తున్నారు.

ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని ...

మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రయోజనాల కంటే అధికారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. నిరసనల ముసుగులో చట్టాలను ఉల్లంఘించడం, నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, అశాంతి సృష్టించేందుకు విదేశీ నిధులు కూడా వస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, ఎలాంటి ఆధారాలు లేకుండా లక్షలాది మంది ఓటర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా యాత్రలు నిర్వహించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు.ఇండియా కూటమి అసత్య కథనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు లక్ష్మణ్ ప్రకటించారు. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన నగరాల్లో బహిరంగ సభలు, మేధావులు-విద్యావంతులతో చర్చాగోష్టులు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మందితో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. దేశ భద్రత, అర్హులైన ఓటర్ల హక్కుల విషయంలో బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలో ఎన్నికల ప్రక్రియ, ప్రతిపక్షాల నిరసనలపై రాజకీయ వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో లక్ష్మణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ, ఎన్నికల సమగ్రత గురించిన ఆందోళనలను తెలియజేయడానికే తమ చర్యలని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన

ఎన్నికల్లో శ్రీకాంత్ గౌడ్ పేరు ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.మరోవైపు, ఈ ఎన్నికల దృష్ట్యా వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రులను లక్ష్యంగా చేసుకుని ఎన్నికల కార్యాచరణను కవిత ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ప్రచార వ్యూహాల సమన్వయం కోసం సయ్యద్ ఇస్మాయిల్‌ను ఎన్నికల కోఆర్డినేటర్, అబ్జర్వర్‌గా నియమించారు కవిత. ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, ప్రచార కార్యక్రమాల పర్యవేక్షణలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు. దసరా సందర్భంగా అభ్యర్థి ప్రకటనతో పాటు ఎన్నికల బాధ్యతలనూ తెలంగాణ రక్షణ సేన ఖరారు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.రానున్న రోజుల్లో పట్టభద్రుల మద్దతు కూడగట్టేందుకు పార్టీ ఎలాంటి కార్యాచరణ చేపడుతుంది, అభ్యర్థి ప్రచారాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారన్నది మరింత ఆసక్తికరంగా మారింది. తెలంగాణ రక్షణ సేన నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పేరు ఖరారు కావడంతో వరంగల్-ఖమ్మం-నల్లగొండ రాజకీయాల్లో ఈ ప్రకటన చర్చనీయాంశంగా మారింది.

తెలంగాణకు బీసీ సీఎం..

పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. వచ్చే టర్మ్‌లో మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తమకు ఎలాంటి తొందర లేదని, భవిష్యత్తులో బీసీ నేతకు అవకాశం వస్తుందని పేర్కొన్నారు.బీసీ సీఎం నినాదం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన అని మహేశ్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కొండా సురేఖ విషయంలో ఆమె కుమార్తె సుస్మిత తొందరపడి వ్యవహరించారని ఆయన అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందని, రాష్ట్రంలో బీజేపీకి భవిష్యత్తు లేదని అన్నారు.

ఆ 5 గంటలు విద్యుత్

అలాగే నిరంతర విద్యుత్ సరఫరా కోసం టీజీఎస్పీడీసీఎల్ సంస్థ ఏవిధంగా ముందుకెళ్తోందో తదితర అంశాలపై 'ఈనాడు-ఈటీవీ భారత్?' నిర్వహించిన ముఖాముఖిలో ఆ సంస్థ సీఎండీ జితేశ్ వీ పాటిల్ చెప్పుకొచ్చారు.జ: ప్రస్తుతం కొద్ది రోజుల్లో వరి పంటలు కోతకొస్తాయి. వీటిని కాపాడుకునేందుకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. కానీ రాబోయే సీజన్‌లో దీనిపై అప్రమత్తం కావాల్సి ఉంది. అందుకే డివిజన్?, సెక్షన్, సబ్?స్టేషన్? స్థాయిలో రైతులకు అవగాహన కల్పించేందుకు సిద్ధమయ్యాం.

తాగునీటి కోసం వెయ్యి క్యూసెక్కుల

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు నీటిని ముందుకు తీసుకెళ్లండంటూ బీఆర్ఎస్ నేతలకు జూపల్లి కృష్ణారావు సవాల్? విసిరారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు సమీపంలోని మిషన్ భగీరథ అదనంగా " రా" వాటర్ పంపింగ్ సిస్టంను మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. మిషన్ భగీరథ, పీఆర్ఎల్ఐ, ఎంజీకెఎల్ఐ ప్రాజెక్టుల అధికారులతో సమీక్షలు నిర్వహించారు. పీఆర్ఎల్ఐ అంజనగిరి రిజర్వాయర్ నుంచి ఎల్లూరు సమీపంలోని ఎంజీకేఎల్ఐ ఎల్లూరు రిజర్వాయర్?కు నీటిని విడుదల చేశారు. 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఎంజీకెఎల్ఐ నుంచి లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నామని, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి, అచ్చంపేట నియెజకవర్గాలకు తాగు, సాగునీటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని ఆయన అన్నారు."ఎల్లూరు జలాశయానికి నీరు విడుదల చేశాం. వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఎంజీకెఎల్ఐ నుంచి లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నాం.

'జాతీయ భద్రతను

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మళ్లీ రక్తసిక్తమైన మణిపుర్(మణిపుర్‌లో ఇటీవల జరిగిన హింసాకాండలో నలుగురు అమాయక పౌరులు దారుణంగా హత్యకు గురికావడాన్ని ఖర్గే ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీజేపీ అసమర్థత వల్లే రాష్ట్రం మళ్లీ రక్తసిక్తమవుతోందని 'ఎక్స్' వేదికగా విమర్శించారు. మే 2023లో లోయ ప్రాంతానికి చెందిన మైతీ వర్గానికి, కొండ ప్రాంతానికి చెందిన కుకీ వర్గానికి మధ్య ప్రారంభమైన జాతి ఘర్షణలు రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని పేర్కొన్నారు. ఈ హింసాకాండలో ఇప్పటివరకు కనీసం 306 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 49 మంది ఆచూకీ తెలియకుండా పోయిందని, వేలాది మంది నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ ఘర్షణల ప్రభావాన్ని మహిళలు, పిల్లలు, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు ఇప్పటికీ ఎదుర్కొంటున్నాయని ఖర్గే అన్నారు. వేలాది మంది తమ ఇళ్లకు దూరంగా సహాయక శిబిరాల్లో జీవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడం, బాధితులకు భద్రత కల్పించడం, నిర్వాసితులను తిరిగి వారి నివాసాలకు చేర్చడం వంటి అంశాల్లో కేంద్రం బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

మోదీ, అమిత్ షాకు మూడు ప్రశ్నలు

మణిపుర్ పరిస్థితులపై ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా మూడు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. జూన్ 2023లో అమిత్ షా ఏర్పాటు చేసిన శాంతి కమిటీకి ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడానికి, పౌరులను రక్షించడానికి, భద్రతాపరమైన సవాళ్లను పరిష్కరించడానికి ఇప్పటివరకు తీసుకున్న నిర్దిష్ట చర్యలేమిటని నిలదీశారు. సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ గీతా మిట్టల్ కమిటీ సిఫార్సులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని కోరారు. సహాయక శిబిరాల్లో 31 అసహజ మరణాలు సంభవించినట్లు సుప్రీంకోర్టు వెల్లడించినప్పటికీ, వేలాది మంది ఇంకా ఎందుకు నిరాశ్రయులుగా ఉన్నారని ఖర్గే ప్రశ్నించారు. మహిళలు, పిల్లలు, నిర్వాసిత కుటుంబాల భద్రత, గౌరవం, పునరావాసం కోసం ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మూడేళ్లకు పైగా కాలం గడిచినా పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని విమర్శించారు.రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడం, ముఖ్యమంత్రిని మార్చడం, తిరిగి బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం వంటి రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నా శాంతి నెలకొనలేదని ఖర్గే అన్నారు. హింస ప్రారంభమైన తర్వాత దాదాపు 29 నెలల పాటు మణిపుర్‌లో అడుగుపెట్టని ప్రధాని మోదీ, పార్లమెంటులో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఇంతటి పాలనా వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అమాయకుల ప్రాణాలు మరెన్ని కోల్పోతే కేంద్రం స్పందిస్తుందని నిలదీశారు. మణిపుర్‌కు న్యాయం, గౌరవం, రాజ్యాంగ హక్కులు, శాశ్వత శాంతి లభించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర భద్రత, స్థిరత్వాన్ని బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం పణంగా పెట్టకూడదని హెచ్చరించారు. అలాగే మహిళా రిజర్వేషన్ల విషయంలో ప్రధాని మోదీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. డీలిమిటేషన్? గురించి వేచి చూడకుండా ప్రస్తుతం సభలో ఉన్నవారితోనే 33శాతం రిజర్వేషన్లు అమలు చేయొచ్చని ఆయన స్పష్టం చేశారు.

పీఎం-దక్ష్ పథకంపైనా కాంగ్రెస్ విమర్శలు

ఇదిలా ఉండగా, అర్హులైన వర్గాలకు నైపుణ్య శిక్షణ ఇచ్చే పీఎం-దక్ష్ పథకం అమలులో లోపాలున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ బుధవారం కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ఈ పథకం అమలులో తీవ్రమైన లోపాలు ఉన్నాయని పేర్కొంటూ వచ్చిన ఓ మీడియా నివేదికకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ 'ఎక్స్'లో పంచుకున్నారు. షెడ్యూల్డ్ కులాలు, ఇతర వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, డీనోటిఫైడ్, సంచార, అర్ధ సంచార జాతులు, పారిశుధ్య కార్మికులకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధికి అర్హులుగా చేయడమే పీఎం-దక్ష్ పథకం లక్ష్యం. అయితే గత రెండేళ్లుగా ఈ పథకం అమలు కాలేదని, గత సంవత్సరాల్లో కేటాయించిన బడ్జెట్ కూడా పూర్తిగా ఖర్చు చేయలేదని జైరామ్ రమేశ్ ఆరోపించారు.

అణగారిన వర్గాలకు నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పథకాన్ని ప్రభుత్వం కాగితాలకే పరిమితం చేసిందని విమర్శించారు.

'రప్పా రప్పా' అంటూ

(మొదటి పేజీ తరువాయి)

సంస్మరణ దినం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర పోలీసులకు ఆయన ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ్ంద్రబాబు మాట్లాడుతూ.. "ఖాకీ అంటే బాధ్యత, పోలీసు అంటే భరోసా. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ప్రజలకు మొదటగా గుర్తొచ్చేది పోలీసులే. ప్రజలు పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడానికి పోలీసులు తమ కుటుంబ సంతోషాలను త్యాగం చేస్తున్నారు" అని అన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల పర్యటనలు ప్రశాంతంగా ముగియడం వెనుక పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని కొనియాడారు. 1959లో లడఖ్‌లో చైనా సైనికులతో పోరాడుతూ పది మంది పోలీసులు ప్రాణాలర్పించారని, వారి త్యాగాలకు గుర్తుగా ఏటా ఈ దినాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.శాంతిభద్రతలతోనే అభివృద్ధి, పెట్టుబడులురాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి, ప్రజల సంతోషం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని చంద్రబాబు విశ్లేషించారు. "భద్రత, భరోసా ఉన్న చోటకే పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. తద్వారానే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అందుకే తాను అధికారంలో ఉన్న ప్రతిసారీ శాంతిభద్రతలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాను" అని పునరుద్ఘాటించారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడం, నక్సలిజాన్ని ఎదుర్కోవడం, మత ఘర్షణలను అరికట్టడంలో ఏపీ పోలీసులు చూపిన ధైర్యసాహసాలు అసాధారణమైనవని ప్రశంసించారు. ఇటీవల దేశ భద్రతకు సంబంధించిన కుట్రలను ఛేదించిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఆధునిక నేరాలకు టెక్నాలజీతో చెక్

మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం కూడా మారుతోందని, పోలీసు శాఖ దర్యాప్తు పద్ధతుల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. "ఒకే ఒక్క ఫోన్ కాల్, ఒక లింక్‌తో కష్టపడి సంపాదించుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు కొల్లగొడుతున్నారు. చదువుకున్నవారు సైతం మోసపోతున్నారు. ఇలాంటి నేరాలు జరగకుండా నివారించడమే ఉత్తమ పోలీసింగ్" అని పేర్కొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా అనలిటిక్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి వాటిని పూర్తిస్థాయిలో వినియోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో 'ఈగల్' బృందం చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే భయపడే వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అమరుల త్యాగాలకు అసలైన నివాళి అర్పించాలంటే ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే మార్గమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు అమర జవాన్ స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం 'షహీద్ పుస్తక్ టోలీ', 'అమరులు వారు' పుస్తకాలను ఆవిష్కరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ, ఆక్టోపస్ విభాగాల ఆధునిక ఆయుధాల గురించి అడిగి తెలుసుకున్నారు.

2029 డిసెంబర్ 31

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరంలో మిగిలిన భాగం, 2027, 2028, 2029 ఈ మూడున్నరేళ్లలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఒక ఉమ్మడి పోరాటం చేసి, 2029 డిసెంబర్ 31 నాటికి దేశానికి డ్రగ్స్ సమస్య నుంచి విముక్తి కలిగిస్తాం. ఇది మనకు అత్యంత ముఖ్యమైన లక్ష్యం. మూడు హాట్‌స్పాట్‌లను ఎదుర్కోవడం కంటే కూడా ఇది ఎంతో ముఖ్యమైంది. ఎందుకంటే డ్రగ్స్ సమస్య మన భావి తరాలను డొల్లగా మారుస్తుంది. ఆర్థిక వ్యవస్థపై అనవసరమైన భారాన్ని మోపుతుంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం కూడా ఈ డ్రగ్స్ దందా నుంచే జరుగుతుంది."

– అమిత్? షా, కేంద్ర హోం మంత్రి

డ్రగ్స్‌తో భావితరాలకు ముప్పు

మాదకద్రవ్యాల సమస్య కేవలం వ్యక్తులకు సంబంధించినది మాత్రమే కాదని, అది దేశ భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతుందని అమిత్ షా అన్నారు. అందువల్ల మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం జాతీయ భద్రతకు కూడా కీలకమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్‌పై పోరాటం' అనే థీమ్‌తో చేపట్టిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీని అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 90 మంది పోలీసులతో కూడిన రైడర్లు ఇందులో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనను పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ ర్యాలీలో పాల్గొనే రైడర్లు అక్టోబర్ 31న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించే ఏక్తా పరేడ్‌లో పాల్గొంటారని అధికారిక ప్రకటన తెలిపింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, దిల్లీ ప్రాంతాలతో పాటు పలు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఇతర కేంద్ర పోలీసు సంస్థల సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.

నక్సలిజం నిర్మూలనలో పోలీసుల పాత్ర కీలకం

అలాగే దేశంలో దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి నిర్మూలించామని అమిత్ షా పేర్కొన్నారు. ఈ పోరాటంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్), దాని కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు. భద్రతా బలగాల త్యాగాలు, అంకితభావం వల్లే ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని అన్నారు. 1981 నుంచి 2026 మార్చి మధ్య నక్సలిజానికి సంబంధించిన హింసాకాండలో 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, సుమారు 13,700 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని అమిత్ షా తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన సిబ్బందికి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజం సమస్యను అధిగమించి దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి భద్రతా సిబ్బంది చేసిన త్యాగాలు పునాది వేశాయని అమిత్ షా అన్నారు. అమరుల కుటుంబాల త్యాగాలను యావత్ దేశం గుర్తిస్తుందని, వారికి ప్రగాఢ కృతజ్ఞతలు తెలుపుతోందని పేర్కొన్నారు.

అమర పోలీసులకు ప్రధాని మోదీ నివాళులు

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులకు ఎక్స్ మాధ్యమంలో ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. శాంతి భద్రతలను కాపాడటం, నేరాలను అరికట్టడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించడం వంటి విషయాల్లో పోలీసుల కృషి వెలకట్టలేనిదని ప్రధాని కొనియాడారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు చెప్పేందుకు పోలీసుల సంస్మరణ దినోత్సవం ఒక మంచి సందర్భం అని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అక్టోబర్ 21న జాతీయ పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1959 అక్టోబర్ 21న లద్దాఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో భారీగా ఆయుధాలు ధరించిన చైనా సైనికులు జరిపిన దాడిలో 10 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

పోలీస్ శాఖలో 7,437 పోస్టుల భర్తీకి

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం భావోద్వేగంతో కూడిన రోజని పేర్కొన్నారు. సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల సేవలను మరువలేమన్నారు. అమరుల కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ భర్తీ చేయలేరని అయితే వారి కుటుంబాలు ఒంటరివి కావని, తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ, సమాజం అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు అందించే పరిహారాన్ని భారీగా పెంచినట్లు తెలిపారు. కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలకు కోటి రూపాయలు, ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ, అదనపు ఎస్పీ స్థాయి అధికారులకు కోటి 50 లక్షల రూపాయలు, ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయల పరిహారం అందించేలా నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవమని సీఎం స్పష్టం చేశారు. హోంగార్డుల కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను పది లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమని సీఎం పేర్కొన్నారు.పోలీస్ శాఖను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మరో ఐదు వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టామని, 2028 నాటికి పోలీస్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించామని వెల్లడించారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించడం ద్వారా వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రయత్నం చేశామన్నారు. హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి వరకు పోలీసు సిబ్బంది పిల్లలకు విద్యావకాశాలు కల్పించేందుకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్, కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపి మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు.

"పోలీస్ శాఖను బలోపేతం చేసేందుకు ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 4,773 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చాం. పోలీసుశాఖలో మొత్తం 7,437 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చాం. మిగతా ఖాళీలను కూడా విడతల వారీగా భర్తీ చేస్తాం. 2028 నాటికి పోలీసుశాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తాం. పోలీసుశాఖలో ఎక్స్‌గ్రేషియాను హోదా ఆధారంగా రూ.కోటికి పైగా పెంచాం" –రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ సేవలు భేష్

యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ ఫోర్స్ పనితీరును, డీజీపీని అభినందించారు. కల్తీ ఆహారాన్ని అరికట్టేందుకు టీజీ సేఫ్ వ్యవస్థను తీసుకొచ్చామని వెల్లడించారు. మహిళల భద్రతకు షీ టీమ్స్ సేవలను కొనసాగిస్తూ మరిన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో పోలీసులు మరింత సున్నితంగా వ్యవహరించాలని, బాధితులకు న్యాయం అందించడంలో జాప్యం జరగకూడదని సీఎం సూచించారు. మహిళల భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.

ముదిరాజులను బిసి.ఏలో చేర్చేంతవరకు నిరాహార దీక్ష కొనసాగుతుంది

పిట్టల భూమేష్

హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 21: ముదిరాజులను బీసీ డీలో నుండి బీసీ ఏలోకి చేర్చేంతవరకు తన ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుంది అని పిట్టల భూమేష్ ముదిరాజ్ తెలిపారు. ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వేదికగా సోమవారం ఆమరణ నిరాహార దీక్షకు దిగిన ఆయన పోలీసుల విజ్ఞప్తి మేరకు అక్కడినుండి నిరాహార దీక్షను రెండవ రోజు తన కార్యాలయం వద్ద ప్రారంభించారు. గత నెల రోజుల నుండి మంత్రులను కలిసి విజ్ఞప్తి పత్రాలు అందజేసిన తమకు వారి నుండి ఎలాంటి స్పందన లభించలేదని అందుకే ప్రభుత్వం అక్టోబర్ 22న రవీంద్ర భారతి వేదికగా నిర్వహించబోయే పండుగ సాయన్న జయంతి రోజున ముదిరాజులను బీసీఏలోకి మార్చుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటన చేయాలని అన్నారు. లేనిపక్షంలో ఆ రోజున పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ అనంతరం అదే విగ్రహం దగ్గర ఆమరణ నిరాహార దీక్షను కొనసాగిస్తూ ప్రాణత్యాగానికైనా సిద్ధపడతానని అన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా
కార్మికులకు పండ్ల పంపిణీ

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 21 । చేవెళ్ల నియోజకవర్గం : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మోయినాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో మోయినాబాద్ పరిధిలోని మెగా కంపెనీ రోడ్డు నిర్మాణ పనుల్లో పనిచేస్తున్న కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు కార్మికులకు పండ్లు అందజేసి వారి సంక్షేమం పట్ల తమ ఆదరణను చాటుకున్నారు. సమాజ శ్రేయస్సు, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం, వారి సేవలను గౌరవించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

ప్రజల రక్షణ కోసం అమరులైన పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ఘనంగా హైకోర్టు న్యాయవాది ఎం ఏ రహీంకు సన్మానం

- **రెడ్‌క్రాస్ సొసైటీలో కీలక బాధ్యతలు.. గుండాల మీడియా మిత్రుల అభినందనలు!**

గుండాల అక్టోబర్ 21 యాదాద్రి జిల్లా భవిషత్ ప్రజా పాలన : యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ డైరెక్టర్‌గా, జిల్లా కోశాధికారిగా ఎన్నికైన ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఎంఏ రహీంకు గుండాల మండల కేంద్రంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. గుండాల మీడియా మిత్రుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా, మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ.. న్యాయవాదిగా ఎంతోమందికి న్యాయ సహాయం అందించడంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఎంఏ రహీంకు రెడ్‌క్రాస్ సొసైటీలో కీలక బాధ్యతలు దక్కడం సంతోషకరమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పేద ప్రజలకు, ఆపదలో ఉన్నవారికి మరిన్ని సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఏ రహీం మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గుండాల మీడియా మిత్రులు తనకు ఘనంగా సన్మానం చేయడం ఎంతో ఆనందాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల మండలానికి చెందిన మీడియా ప్రతినిధులు ప్రముఖ జర్నలిస్టు యండి ఖలీల్, మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి, ఆవుల సురేందర్, సిరిపురం దశరథ, బొమ్మగాని రాజు గౌడ్, సూదగాని హరికృష్ణ గౌడ్, చిలుకూరి మోహన్, పులి నరసయ్య, పురుగుల చిన్న మల్లేష్, సోమనారాయణ, అంబాదాస్, స్వామి, దశరథ యండి. ఉస్మాన్ తదితరులు, స్థానికులు పాల్గొన్నారు.

గోషామహల్ పోలీస్ స్టేడియం నుంచి బేగంపేట విమానాశ్రయానికి
బయలుదేరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 21 : కాసేపట్లో కర్ణాటకలోని మైసూరుకు బయలుదేరనున్న సీఎం.. మైసూరు దసరా ఉత్సవాలకు హాజరుకానున్న ముఖ్యమంత్రి.. టార్చ్ లైట్ పరేడ్ వరకు ఉత్సవాలను వీక్షించి ఇవాళ రాత్రి మైసూరులోనే బస చేయనున్న సీఎం.

మీర్‌పేట్‌లో విజయదశమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

- **దాతు నగర్, తిరుమల్ నగర్, సాయిగణేష్ నగర్‌లో పర్యటన.. అమ్మవారికి ప్రత్యేక పూజలు**
- **వెంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయంలో దైవదర్శనం.. రాష్ట్ర బీజేపీ నేత కోలన్ శంకర్ రెడ్డి ఆహ్వానం మేరకు హాజరు**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం పరిధిలోని: విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ మీర్‌పేట్ ప్రాంతంలో పర్యటించి పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర బీజేపీ నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి ఆహ్వానం మేరకు మంగళవారం విజయదశమి రోజున మధ్యాహ్నం మీర్‌పేట్ 60వ డివిజన్ పరిధిలోని దాతు నగర్, తిరుమల్ నగర్, సాయిగణేష్ నగర్ కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పండుగ వేళ ఆలయాలను సందర్శించి దైవదర్శనం చేసుకోవడంతో ఆయా కాలనీల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. విజయదశమి సందర్భంగా తిరుమల్ నగర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు శివాలయంలో ఈటల రాజేందర్ పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ప్రార్థించారు. దసరా పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయాన్ని ఈ పండుగ చాటిచెబుతుందని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. దాతు నగర్, తిరుమల్ నగర్, సాయిగణేష్ నగర్ ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా స్థానికంగా నిర్వహించిన పండుగ కార్యక్రమాలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగాయి. విజయదశమి వేళ ప్రజలు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పండుగ సంప్రదాయాలను కొనసాగిస్తూ భక్తులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈటల రాజేందర్ ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యాదగిరి రెడ్డి, కోడూరి సోమేశ్వర్, జయకాంత, సత్య ప్రకాష్, గంగారాం సురేష్, త్రినత్, శ్రీనివాస్ రెడ్డి, జే. దామోదర్ రెడ్డి, ఎడ్ల మల్లేష్, ప్రవీణ్, జైస్వాల్, మనోజ్, నర్సింహ యాదవ్, శ్యామ్, కాసప్ప, రామకృష్ణ, రమణ, సత్యం రాజు, మహేష్, గిరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు పండుగ వేడుకల్లో పాల్గొని ఆలయాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విజయదశమి పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, భారతీయ సంస్కృతిలో పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక విలువలను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి పర్వదినాలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలు ఒకచోట చేరి సంతోషాలను పంచుకునేందుకు దోహదపడతాయని తెలిపారు. "విజయదశమి అంటే చెడుపై మంచి సాధించిన విజయం మాత్రమే కాదు.. ధర్మం, సత్యం, న్యాయం ఎప్పటికీ నిలుస్తాయనే గొప్ప సందేశం. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి. సమాజంలో శాంతి, ఐక్యత, సోదరభావం పెంపొందాలి. ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి" అనే సందేశం ఈ పర్వదినం ద్వారా స్ఫూర్తినిస్తుంది. మొత్తంగా మీర్‌పేట్ 60వ డివిజన్ పరిధిలోని దాతు నగర్, తిరుమల్ నగర్, సాయిగణేష్ నగర్ కాలనీల్లో ఈటల రాజేందర్ పర్యటన, ఆలయాల్లో ప్రత్యేక పూజలు విజయదశమి వేడుకలకు ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చాయి. రాష్ట్ర బీజేపీ నాయకుడు కోలన్ శంకర్ రెడ్డి ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ పర్యటనలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణే లక్ష్యం.. రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం

- **వాహనదారులు, పాదచారుల భద్రతకు షాద్‌నగర్ ట్రాఫిక్ పోలీసుల నిరంతర కృషి**
- **విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన.. డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు.. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన: రోడ్లపై వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, పాదచారుల భద్రతకు పోలీసులు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం సాగించేలా అవగాహన కల్పించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, విద్యాసంస్థల పరిసరాల్లో విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, వాహనాల రద్దీ వల్ల ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. షాద్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, పాదచారులకు సురక్షిత మార్గం కల్పించడం, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, డ్రైవర్లకు మోటారు వాహన చట్టంపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారిస్తున్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం నుంచి డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వరకు ప్రతి అంశంలోనూ నిబంధనలు పాటించేలా చర్యలు చేపడుతున్నారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ట్రాఫిక్ నియమాలు పాటించడం కేవలం జరిమానాల నుంచి తప్పించుకోవడానికి మాత్రమే కాదు.. మన ప్రాణాలను, ఎదుటివారి ప్రాణాలను కాపాడుకోవడానికి అత్యంత అవసరం. వాహనదారుల నిర్లక్ష్యం వల్ల జరిగే చిన్న పొరపాటు కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంది. అందుకే వాహనం నడిపే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. పాఠశాలల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించాలి. అత్యవసర పరిస్థితుల్లోనూ ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదు.

విద్యార్థులకు అవగాహన.. సురక్షిత ప్రయాణంపై చైతన్యం

విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ఎంతో ముఖ్యం. పాఠశాలలకు వెళ్లే సమయంలో రోడ్డు దాటే విధానం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రహదారులపై అప్రమత్తంగా ఉండటం వంటి అంశాలను విద్యార్థులు తెలుసుకోవాలి. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ప్రాధాన్యతను గుర్తించాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పాఠశాలల పరిసరాల్లో వాహనాలను అడ్డదిడ్డంగా నిలపకుండా, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.

షాద్‌నగర్ ట్రాఫిక్ పిఎస్

అధికారి వివరాలు

పేరు ఎస్. వెంకటేశం

హోదా: పోలీస్ ఇన్‌స్పెక్టర్

డ్రైవర్లకు మోటారు వాహన చట్టంపై అవగాహన

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, వాహనానికి చెల్లుబాటు అయ్యే బీమా లేకపోవడం, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్‌బెల్ట్ పెట్టుకోకపోవడం వంటి ఉల్లంఘనలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలి. రవాణా వాహనాల డ్రైవర్లు అవసరమైన అనుమతులు, ఫిట్‌నెస్, పర్మిట్ తదితర వర్తించే పత్రాలను కలిగి ఉండాలి. రూట్ షీట్ లేదా ప్రయాణానికి సంబంధించిన రికార్డులు అవసరమైన వాహనాల్లో వాటిని నిబంధనల ప్రకారం నిర్వహించాలి.

మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదమే

మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్ నిర్ణయ సామర్థ్యం, అప్రమత్తత తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం పెరుగుతుంది. మద్యం సేవించిన వ్యక్తులు వాహనం నడపకుండా ప్రత్యామ్నాయ రవాణా సదుపాయాలను వినియోగించుకోవాలి. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల ద్వారా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటారు. వాహనదారులు తమ కుటుంబ సభ్యుల భద్రతను, రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించిన తర్వాత స్టీరింగ్ పట్టుకోకూడదు.

పాదచారుల భద్రతకు ప్రాధాన్యత

రహదారిపై వాహనదారులతో పాటు పాదచారులకూ సమానంగా భద్రత అవసరం. రోడ్డు దాటే సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకుండా, రెండు వైపులా వాహనాలను గమనించి, సాధ్యమైన చోట జీబ్రా క్రాసింగ్‌ను ఉపయోగించాలి. వాహనదారులు పాదచారుల రాకపోకలను గౌరవిస్తూ వేగాన్ని నియంత్రించాలి. పాఠశాలలు, ఆసుపత్రులు, రద్దీ ప్రాంతాల వద్ద మరింత జాగ్రత్తగా వాహనాలు నడపాలి. ట్రాఫిక్ సిబ్బంది సూచనలను పాటించడం ద్వారా రహదారులపై క్రమశిక్షణను పెంపొందించవచ్చు.

పోలీసుల అమరవీరుల త్యాగఫలమే

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అమరవీరుల దినోత్సవ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు ట్రాఫిక్ పోలీసుల లక్ష్యం.. ప్రమాదరహిత ప్రయాణం

షాద్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల క్రమబద్ధమైన రాకపోకలు, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం కీలకమైన అంశాలు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకుండా ప్రజలు స్వచ్ఛందంగా బాధ్యత తీసుకున్నప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ వంటి భద్రతా చర్యలను పాటిస్తూ, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, బీమా తదితర అవసరమైన పత్రాలతో వాహనం నడపాలి. షాద్‌నగర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. వెంకటేశం నేతృత్వంలో ట్రాఫిక్ సిబ్బంది ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం, ఉల్లంఘనలను నియంత్రించడం, పాదచారులు, విద్యార్థులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా చూడడం వంటి చర్యలు రోడ్డు భద్రతలో కీలక పాత్ర పోషిస్తాయి.

ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం.. విలువైన ప్రాణాలను కాపాడుకుందాం!

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజార్టీ సాధించడమే లక్ష్యం

- **కందుకూరు మండల కాంగ్రెస్ శ్రేణులకు రాణా ప్రతాప్ రెడ్డి పిలుపు**
- **రేపు శంషాబాద్‌లోని మల్లికార్జున గార్డెన్స్‌లో సమావేశం.. ఓటరు నమోదు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై కీలక చర్చ**

మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పరిధిలోని: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాణా ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు తెలియజేస్తూ, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. రేపు ఉదయం 10 గంటలకు శంషాబాద్‌లోని మల్లికార్జున గార్డెన్స్‌లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పారిజాత నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణ, ఓటరు నమోదు కార్యక్రమం, పార్టీ సంస్థాగత బలోపేతం, మండల స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా కందుకూరు మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చేందుకు నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ హాజరుకావాలి

కందుకూరు మండలంలోని కాంగ్రెస్ పార్టీ

సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు), మాజీ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీసీలు, గతంలో వివిధ గౌరవప్రదమైన పదవులు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని రాణా ప్రతాప్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం ఎంతోకాలంగా పనిచేస్తున్న ప్రతి నాయకుడికి, కార్యకర్తకు ఈ సమావేశం ఎంతో ప్రాధాన్యత కలిగినదని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఓటర్ల నమోదు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల పాత్ర, ప్రజాప్రతినిధుల బాధ్యతలపై సమావేశంలో స్పష్టమైన దిశానిర్దేశం లభించనుందని తెలిపారు.

మంత్రి సూచనలతో ముందుకు సాగుదాం

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమావేశంలో చేసే ప్రసంగాన్ని, అందించే సూచనలను పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రద్ధగా ఆలకించాలని రాణా ప్రతాప్ రెడ్డి కోరారు. పార్టీ అధిష్ఠానం అప్పగించే బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, కందుకూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడం, అర్హులైన ఓటర్లకు సంబంధించిన ప్రక్రియలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండటం ముఖ్యమని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే పార్టీ లక్ష్యాలను సాధించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, ప్రజల సంక్షేమం కోసం పనిచేసే కుటుంబమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు. వ్యక్తిగత అభిప్రాయాలకు అతీతంగా పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

ఐక్యతే బలం.. సమష్టి కృషే విజయానికి మార్గం

"కాంగ్రెస్ కుటుంబ సభ్యుల ఐక్యతే మన బలం.. ప్రతి నాయకుడి కృషి, ప్రతి కార్యకర్త శ్రమే మన విజయానికి పునాది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజార్టీ సాధించేలా మనమందరం కలిసికట్టుగా పనిచేద్దాం" అని రాణా ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి నాయకుడు, ప్రజాప్రతినిధి, కార్యకర్త, అభిమాని సమయానికి సమావేశానికి చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర నాయకత్వం అందించే మార్గదర్శకాలను అనుసరిస్తూ, పార్టీ విజయమే పరమావధిగా ముందుకు సాగుదామని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ రేపు ఉదయం 10 గంటలకు శంషాబాద్‌లోని మల్లికార్జున గార్డెన్స్‌కు సకాలంలో విచ్చేయాలని కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాణా ప్రతాప్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

కమ్మారెడ్డిపల్లిలో దుర్గామాత నిమర్జనం సందర్భంగా అమ్మవారి చీరలు, ముక్కుపుడక, లడ్డూ వేలంపాట

- అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

డిప్యూటీ సర్పంచ్ లక్ష్మి ఉషన్న, సర్పంచ్ మమతా సురేందర్

నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : కమ్మారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం దుర్గామాత అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు అందుకున్న చీరలు, ముక్కుపుడక, లడ్డూకు వేలంపాట నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం ఈ వేలంపాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వేలంపాటలో భాగంగా కమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాధంశెట్టి కుటుంబ సభ్యులు అమ్మవారి ఆరు చీరలు, ఒక ముక్కుపుడకను దక్కించుకున్నారు. కుటుంబ సభ్యులైన మాధంశెట్టి లావణ్య (భర్త రాజశేఖర్), మాధంశెట్టి చెన్నమ్మ (భర్త నిరంజన్), మాధంశెట్టి లలిత (భర్త తిరుపతయ్య), మాధంశెట్టి లక్ష్మి (భర్త ఉషన్న), మాధంశెట్టి రమ్య (భర్త రఘు సాగర్) ఈ వేలంపాటలో పాల్గొని అమ్మవారి చీరలు, ముక్కుపుడకను దక్కించుకున్నారు.

గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

ఈ సందర్భంగా గ్రామ డిప్యూటీ సర్పంచ్ లక్ష్మి ఉషన్న మాట్లాడుతూ.. దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అమ్మవారి కృపతో

గ్రామంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మమతా సురేందర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది కరువు పరిస్థితుల కారణంగా ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, రైతులకు మంచి రోజులు రావాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామంలో బతుకమ్మ ఆటపాటలతో ఆడి, పాడారు,భక్తిశ్రద్ధలతో నిర్వహించిన దుర్గామాత పూజలు, వేలంపాట కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

అమరవీరులకు ఘన నివాళి.. రక్తదానంతో యువత సేవ!

- పటాన్‌చెరు యువకుల స్వచ్ఛంద రక్తదానం
- రక్తదాతలకు గుర్తింపు కార్డులు అందజేసిన సీఐ రవీందర్

పటాన్‌చెరు: దేశ రక్షణలో, ప్రజల భద్రతలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పటాన్‌చెరు సీఐ రవీందర్ పేర్కొన్నారు. అమరవీరుల సేవలను స్మరించుకుంటూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పటాన్‌చెరు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ సీఐ రవీందర్ ఆధ్వర్యంలో, ఎస్ఐ మహమ్మద్ ఆసిఫ్ నేతృత్వంలో యువకులు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని సీపీ కార్యాలయానికి చేరుకుని రక్తదాన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారి

ప్రాణాలను కాపాడాలనే మానవతా దృక్పథంతో యువత ముందుకు రావడం విశేషం.

రక్తదానం.. మరొకరికి ప్రాణదానం!

అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎవరి ప్రాణాలూ ప్రమాదంలో పడకూడదనే సంకల్పంతో యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేయడం సామాజిక బాధ్యత మాత్రమే కాకుండా, ఆపదలో ఉన్నవారికి అందించే విలువైన సహాయమని నిర్వాహకులు పేర్కొన్నారు. యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.

రక్తదాతలకు సీఐ అభినందనలు

రక్తదానం చేసిన యువకులకు సీఐ రవీందర్ గుర్తింపు కార్డులను అందజేసి అభినందించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. సమాజ శ్రేయస్సు కోసం యువత చూపిన చొరవ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలకు నివాళిగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ద్వారా సేవాభావం, మానవత్వం, సామాజిక బాధ్యతను చాటుతూ పటాన్‌చెరు యువకులు తమ వంతు సహకారం అందించారు.

పాలెం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా విజయదశమి వేడుకలు

నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : పాలెం: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలెం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో షమీ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా శ్రీ స్వామివారి జన్మనక్షత్రం శ్రావణ నక్షత్రం సందర్భంగా ప్రధాన అర్చకులు రామానజాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు తమ వాహనాలకు వాహన పూజలు నిర్వహించుకున్నారు. అర్చకులచే శాస్త్రోక్తంగా పూజలు జరిపించుకుని, తమ వాహనాలకు స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ. దేవాలయ వంశ పరపర్య ధర్మకర్త గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, నాయకులు, గ్రామ పెద్దలు,మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందారు.విజయదశమి పర్వదినాన దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, షమీ పూజ, వాహన పూజలతో ఆలయ ప్రాంగణం భక్తిభావంతో సందడిగా మారింది.

సోమశిల కృష్ణా నది తీరాన అమ్మవారి చక్రస్నానం

నవరాత్రులు ముగింపు సందర్భంగా పాలెం ఫ్రెండ్స్ యూత్ క్లబ్, పద్మావతి మాతృమండలి మహిళా సభ్యులచే సోమశిల లో కృష్ణానది తీరాన అమ్మవారికి వేదయుక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేక పూజలతో పాటు చక్రస్నానాని శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు కురవి జయంతి కుమార్ తెలిపారు.నదితీరంలో మాతృమండలి సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు ప్రత్యేకంగా నది స్నానాలు చేశారు. అనంతరం నవరాత్రి దీక్షలో తీసుకున్న కంకణాలు విసర్జన చేశారు.

అమ్మవారి దీక్షలో ముగిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు, మాతృ మండల సభ్యులు పాలెం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగకు ఎమ్మార్పీఎస్ నాయకుల దసరా శుభాకాంక్షలు

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 21 । చేవెళ్ల నియోజకవర్గం : రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్ కుమార్, శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు లింగం సాయి మాదిగ, మండల ఉపాధ్యక్షుడు దాసరి నాగేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి విజయ దశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ విజయదశమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో

సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆనందంగా జీవించాలని కోరుకున్నారు.

ప్రభుత్వం మౌనం వీడి.. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు న్యాయం చేయాలి

- ప్రభుత్వం స్పందించకపోతే కారంమెతుకులే దిక్కు!
- ఎన్‌హెచ్‌ఎం జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్
- తొమ్మిదో రోజుకు చేరిన నిరవధిక సమ్మె.. మౌనదీక్షతో ఉద్యోగుల నిరసన
- కరీ పండుగ పూట గొడ్డుకారంతో భోజనం చేస్తూ ఆవేదన

నాగర్‌కర్నూల్: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : ఎన్‌హెచ్‌ఎం జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె తొమ్మిదో రోజుకు చేరుకుంది. కరీ పండుగ రోజున కూడా ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన కొనసాగించారు. ఇందులో భాగంగా మౌనదీక్ష చేపట్టి, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మధ్యాహ్న భోజన సమయంలో గొడ్డుకారంతో భోజనం చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటుండగా, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు మాత్రం ఉద్యోగ భద్రత, భవిష్యత్తుపై ఆందోళనతో పండుగను నిరాశతో గడపాల్సి వస్తోందని దామగట్ల కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల కుటుంబాలు కూడా ఈ పరిస్థితుల వల్ల మానసిక ఆవేదనకు గురవుతున్నాయని పేర్కొన్నారు. పండుగ రోజున కూడా నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి రావడం ఉద్యోగుల సమస్యల తీవ్రతను తెలియజేస్తోందన్నారు. ప్రభుత్వం ఇకనైనా మౌనం వీడి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు న్యాయం చేయాలని దామగట్ల కుమార్ విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రజారోగ్య సేవల్లో భాగస్వాములవుతున్న ఉద్యోగుల సేవలను గుర్తించి, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించి, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి డిమాండ్లను పరిష్కరించే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఎన్‌హెచ్‌ఎం జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు, డాక్టర్ రాజు, డాక్టర్ అక్బర్, డాక్టర్ యూసుఫ్ నవీద్, డాక్టర్ ఉమేరా, డాక్టర్ సురేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు రజియా, చంద్రకళ, వనజతో పాటు పలువురు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

దసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

- చెడుపై మంచి విజయానికి ప్రతీక విజయదశమి.. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, ధర్మానికి విజయద్వారంగా నిలిచే విజయదశమి పండుగను పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలో దసరా సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం సాయంత్రం మైత్రి స్టేడియంలో నిర్వహించిన దసరా వేడుకల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ వేడుకల్లో భాగంగా తొలుత జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద నిర్వహించిన ధ్వజారోహణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన షమీ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి స్థానిక ప్రజాప్రతినిధులు, పురప్రముఖులతో కలిసి మైత్రి స్టేడియంలో నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమానికి హాజరయ్యారు. రావణాసుర దహనంతో చెడుపై మంచి సాధించిన విజయాన్ని చాటుతూ నిర్వహించిన ఈ వేడుకలు ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దసరా పండుగ ధర్మం, ధైర్యం, న్యాయం, సత్యం వంటి సద్గుణాలకు ప్రతీక అని పేర్కొన్నారు. రావణాసుర దహనం మనలోని చెడు ఆలోచనలు, అహంకారం, అన్యాయాలను విడిచిపెట్టి మంచిని ఆచరించాలనే సందేశాన్ని అందిస్తుందని తెలిపారు. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సరికొత్త విజయాలు తీసుకురావాలని

ఆకాంక్షించారు. పటాన్చెరు నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే పండుగలను ప్రజలందరూ కలిసిమెలిసి జరుపుకోవడం మన సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దసరా వేడుకలతో మైత్రి స్టేడియం పండుగ శోభను సంతరించుకోగా, రావణాసుర దహన కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు, ప్రజలు ఈ సంబరాల్లో పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

- వృద్ధులకు నూతన వస్త్రాలు.. రోగులకు పండ్ల పంపిణీ
- కౌన్సిలర్లు చాకలి అశోక్, సమీయోద్దీన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు
- మహారాజ్‌పేట్ జాయ్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో వస్త్రాలు, పండ్ల పంపిణీ
- చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్‌కు నాయకుల శుభాకాంక్షలు

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 21 । చేవెళ్ల నియోజకవర్గం : శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 13వ వార్డు కౌన్సిలర్ చాకలి అశోక్, 11వ వార్డు కౌన్సిలర్ సమీయోద్దీన్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మహారాజ్‌పేట్‌లోని జాయ్ ఫౌండేషన్

వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వృద్ధులకు నూతన వస్త్రాలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అందరితో సోదరభావంతో మెలుగుతూ శంకర్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న సాత ప్రవీణ్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్వేతా పాండురంగారెడ్డి, శంకర్‌పల్లి, మోకిల పీఏసీఎస్ చైర్మన్లు బొల్లారం వెంకట్ రెడ్డి, గౌండ్ర సత్యం, మోకిల సర్పంచ్ శేఖర్, కౌన్సిలర్లు ఎర్ర ఆనందరావు, గుండ గిరిజ శేఖర్, ప్రశాంత్, అఖిల యాదిరెడ్డి, లలితా మోహన్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు రజని శ్రీనివాస్, ఎండీ మహమూద్, పీఏసీఎస్ డైరెక్టర్ లచ్చిరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రమౌళి, మాజీ సర్పంచులు నరేందర్ రెడ్డి, పొడవు శ్రీనివాస్, నాయకులు రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 21: ఈ రోజు మనందరికీ ఎంతో భావోద్వేగమైన రోజు.. పోలీస్ అమరులను స్మరించుకునే రోజు.. సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరులకు నివాళులు.. దేశవ్యాప్తంగా దేవ్ సింగ్, ప్రమోద్ కుమార్, గాజుల సౌమ్య విధి నిర్వహణలో మరణించారు. శాంతిభద్రతల పరిరక్షణలో వారి త్యాగాలను మరువలేం.. అమరుల కుటుంబం ఒంటరి కాదు.. వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. రాష్ట్ర అభివృద్ధి శాంతి భద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యం. అందుకే పోలీస్ శాఖకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం.. పోలీస్ శాఖలో మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నాం.. 2027 లోగా పోలీస్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తాం.. గతంలో ఎన్నడూ లేని విధంగా 112 డీఎస్పీలను నియమించాం.. ట్రాన్స్ జెండర్స్ ను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించి వారి ఆత్మగౌరవాన్ని పెంచాం.. గతంలో విధి నిర్వహణలో వీరమరణం పొందిన కానిస్టేబుళ్ల కు రూ. 40 లక్షలు ఎక్స్గ్రేషియా ఉంటే దానిని ఏకంగా 1 కోటి పెంచాం. హెడ్ కానిస్టేబుళ్ళు, ఏఎస్ఐ లకు గతంలో రూ.45 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ.కోటికి పెంచాం. ఎస్ఐల కు 45 లక్షలు, ఇన్స్పెక్టర్లకు 50 లక్షలు ఉంటే దీనిని రూ.1.25 కోట్లు కు పెంచారు. డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులకు 50 లక్షలు ఉంటే మేం రూ.1.50 కోట్లు పెంచాము. ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు కోటి రూపాయలు పరిహారం ఉంటే దానిని రూ.2 కోట్లకు పెంచాము. ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు.. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం..

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించి హోమ్ గార్డు నుంచి డీజీపీ స్థాయి వరకు వారి పిల్లలకు ఇందులో అవకాశం కల్పించాం.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయే హోంగార్డుల కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్గ్రేషియా అందిస్తున్నాం.. ఈ ఎక్స్గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నా.. కాలంతో పాటు నేర స్వభావం మారుతోంది. కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖను ఆధునీకరించాలని నిర్ణయించాం.. ఆధునిక సాంకేతికతను వినియోగించాలని నిర్ణయం తీసుకున్నాం.. సాంకేతికత ఎంత పెరిగినా పోలీసులు మానవీయ దృక్పథం మారకూడదు.. డ్రగ్స్, గంజాయి వ్యాప్తి అత్యంత ప్రమాదకరం.. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా చూడాలి.. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ ఫోర్స్ పనితీరును, డీజీపీని అభినందిస్తున్నా.. కల్తీ ఆహారంపై ఉక్కు పాదంతో అణచివేసేందుకు టీజీ సేఫ్ ను తీసుకొచ్చాం.. షీ టీమ్స్ సేవలను కొనసాగిస్తూ మహిళల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాం.. మహిళలకు అండగా నిలిచే సామాజిక బాధ్యతను పెంచడానికి స్టాండ్ విత్ హర్ కార్యక్రమాన్ని ఈ ఏడాది మార్చిలో ప్రారంభించాం.. మహిళలు, పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ రక్షణ అందించడానికి ఏప్రిల్‌లో స్పందన- తక్షణ రక్షణ బృందాలను ప్రారంభించాం.. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో పోలీసులు మరింత సున్నితంగా వ్యవహరించాలి.. బాధితులకు న్యాయం అందించడంలో జాప్యం జరగకూడదు. మహిళల భద్రత కేవలం పోలీసు శాఖ బాధ్యత కాదు. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలి. చివరిగా పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా ఒక మాట చెప్పాలనుకుంటున్నా. మీరు కోల్పోయిన వ్యక్తిని ఎవరూ తిరిగి తీసుకురాలేరు. మీ కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ పూర్తిగా భర్తీ చేయలేరు. కానీ మీ బాధలో మీరు ఒంటరివారు కాదు.. మీకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది. పోలీసు శాఖ అండగా ఉంటుంది. తెలంగాణ సమాజం అండగా ఉంటుంది. ఈ రోజు పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి అధికారి, ప్రతి సిబ్బందికి ఒక మాట చెప్పాలనుకుంటున్నా. మీ క్రమశిక్షణే మీ బలం. మీ నిజాయితీయే మీ గౌరవం. ప్రజలకు మీరు అందించే భరోసాయే మీకు లభించే గొప్ప గుర్తింపు. ప్రజల భద్రతకు మీరు అండగా నిలవండి. మీ సంక్షేమానికి, మీ కుటుంబాల భవిష్యత్తుకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. అమరుల త్యాగాలను గౌరవిద్దాం. వారి ఆశయాలను కొనసాగిద్దాం. శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందాం.

రాఘవేంద్ర కాలనీలో దుర్గామాత ముందు శమీ పూజలు...

నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ : జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో శివశక్తి యూత్ సభ్యులు ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి ముందు శమీ వృక్షానికి దసరా రోజు ఆలయ ప్రధాన అర్చకులు గవ్వమటం విజయ్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో శమీ పూజలు కాలనీ వాసులచే సామూహికంగా నిర్వహించారు. దసరా రోజు జమ్మిఆకులను ఒకరికి ఒకరు పంచుకోవడంతో విశేష ఫలితం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివశక్తి యూత్ సభ్యులు, కాలని వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల "ఛలో ఢిల్లీ" వాయిదా

- 28న ఐఎఫ్ డబ్ల్యూజే వ్యవస్థాపక వేడుకలు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 21: జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 28న ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) తలపెట్టిన "ఛలో ఢిల్లీ-జంతర్ మంతర్ నిరసన" కార్యక్రమాన్ని ఢిల్లీలో నెలకొన్న అవాంఛనీయ పరిణామాల దృష్ట్యా వాయిదా వేయడం జరిగిందని ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. అదేవిధంగా అదే రోజు ఢిల్లీలో వేలాది మంది పాత్రికేయులతో జరగాల్సిన ఐఎఫ్ డబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను కూడా రద్దు చేస్తూ, ఈనెల 28న దేశవ్యాప్తంగా తమ తమ రాష్ట్రాలలో ఎక్కడికక్కడ వేడుకలు జరుపుకోవాలని ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కమిటీ పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ లో ఇటీవల జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ నిరసనల సందర్భంగా వార్తల కవరేజ్ కోసం వెళ్ళిన జర్నలిస్టులపైన, ప్రత్యేకించి మహిళా జర్నలిస్టులపైన పోలీసులు జరిపిన దాడిని ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కమిటీ తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఘటనను సుప్రీం కోర్టు సుమోటాగా స్వీకరించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిందని, అదేవిధంగా బాధిత జర్నలిస్టులకు ఐఎఫ్ డబ్ల్యూజే అండగా ఉండాలని సమావేశం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 28వ తేదీన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఐఎఫ్ డబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మామిడి సోమయ్య తెలిపారు.

ప్రజల జీవితాల్లో విజయాల వెలుగులు నింపాలి

- **విజయదశమి పర్వదినం ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నింపాలి**
- **జిలేలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన కాడమోని ప్రభాకర్**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాలు నింపాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, శాసనసభ ఉపపక్ష నేత పి. సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆమె కోరుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జిల్లేల్ గూడలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డిని కాడమోని ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజాసేవలో ఆమె మరింత విజయాలు సాధించాలని, మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.

ప్రతి ఇంటా ఆనందం.. ప్రతి కుటుంబంలో అభివృద్ధి

ఈ సందర్భంగా పి. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి, ధర్మంపై విశ్వాసానికి, నూతన ఆరంభాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దసరా పర్వదినం ప్రజలందరిలో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, ప్రతి ఒక్కరూ సానుకూల ఆలోచనలతో ముందుకు సాగేందుకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో సంతోషం, శ్రేయస్సు, అభివృద్ధి చేకూరాలని కోరుకున్నారు. పండుగలు కేవలం సంప్రదాయాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజల మధ్య ప్రేమాభిమానాలను, పరస్పర గౌరవాన్ని, ఐక్యతను పెంపొందించే వేడుకలుగా నిలవాలని ఆమె అభిప్రాయపడ్డారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విజయదశమి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధిస్తూ కుటుంబాలతో కలిసి సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష

ఈ సందర్భంగా కాడమోని ప్రభాకర్ మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పి. సబితా ఇంద్రారెడ్డి మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు

విజయవంతంగా కొనసాగాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆమె చేస్తున్న కృషికి మరింత గుర్తింపు లభించాలని కోరుకున్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావాలని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం లభించాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, నియోజకవర్గంలో అభివృద్ధి, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ప్రార్థించారు.

"చెడుపై మంచి విజయం సాధించిన స్ఫూర్తితో ప్రజలంతా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి"

విజయదశమి ప్రతి ఒక్కరికీ విజయాలను అందించే పర్వదినంగా నిలవాలని, ప్రతి ఇంటా ఆనందం, ప్రతి కుటుంబంలో ఆరోగ్యం, ప్రతి మనిషి జీవితంలో సంతోషం నిండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ ప్రగతి కోసం పి. సబితా ఇంద్రారెడ్డి చేస్తున్న కృషి మరింత విజయవంతం కావాలని, మహేశ్వరం ప్రజలకు సేవ చేసే అవకాశం మరిన్ని సంవత్సరాలు కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు కాడమోని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా పి. సబితా ఇంద్రారెడ్డికి మరోసారి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు అందించారు.

ఓల్డ్ తెల్దేవరపల్లిలో దుర్గామాత సన్నిధిలో ఢిల్లీ రమేష్
ప్రజల సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు

- **అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రార్థించిన ఢిల్లీ రమేష్**

చందంపేట భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్ద్య: దేవరకొండ నియోజకవర్గం, చందంపేట మండల పరిధిలోని ఓల్డ్ తెల్దేవరపల్లి గ్రామంలో కొలువుదీరిన దుర్గామాత ను ప్రముఖులు ఢిల్లీ రమేష్‌గారు దర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఢిల్లీ రమేష్, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమ్మ, సాలయ్య, కృష్ణయ్య, లింగయ్య, మల్లేష్, సాయి, అంజయ్య, రాములు, సయ్యద్‌తో పాటు దుర్గామాత యూత్ సభ్యులు, గ్రామస్థులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం.. ప్రజల రక్షణే ప్రధాన ధ్యేయం

- **ప్రజా భద్రతలో మహేశ్వరం పోలీస్ స్టేషన్ కీలక పాత్ర!**
- **ట్రాఫిక్ నియంత్రణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి**

ప్రజాపాలన ప్రతినిధి- మహేశ్వరం, రంగారెడ్డి జిల్లా: మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, నేరాల నివారణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గస్తీ నిర్వహిస్తూ, సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచుతున్నారు. మహేశ్వరం గేట్ వద్ద వాహనాల రద్దీని నియంత్రించడం నుంచి మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వరకు పలు అంశాల్లో పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో చేపడుతున్న భద్రతా చర్యలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్ఐ రాఘవేందర్ రెడ్డితో ప్రజాపాలన జర్నలిస్ట్ నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూ.

ప్రజా పాలన జర్నలిస్ట్: మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సీఐ: మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడేందుకు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా ఉంచుతున్నాం. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేలా నేరాల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపడుతున్నాం.

ప్రజా పాలన జర్నలిస్ట్: మహేశ్వరం గేట్ వద్ద వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. ట్రాఫిక్ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సీఐ: మహేశ్వరం గేట్ వద్ద వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. అవసరమైన ప్రాంతాల్లో సిబ్బందిని అప్రమత్తంగా ఉంచుతూ వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నాం. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పిస్తున్నాం. రద్దీ సమయాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.

ప్రజా పాలన జర్నలిస్ట్: రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు పోలీసులకు సమాచారం అందితే ఎలా స్పందిస్తారు?

సీఐ: రోడ్డు ప్రమాదం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అవసరమైన సహాయక చర్యలు చేపడతాం. క్షతగాత్రులను త్వరగా ఆసుపత్రికి తరలించేందుకు సహకరిస్తాం. ప్రమాదం కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటాం. ప్రమాదానికి గల కారణాలను పరిశీలించి, చట్ట ప్రకారం దర్యాప్తు కొనసాగిస్తాం. ప్రమాద సమయంలో క్షతగాత్రులకు సకాలంలో వైద్యం అందించడం ఎంతో ముఖ్యం.

ప్రజా పాలన జర్నలిస్ట్: రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులకు మీరిచ్చే సూచనలు ఏమిటి?

సీఐ: ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి. అతివేగం ప్రమాదకరం కాబట్టి వేగాన్ని నియంత్రించాలి. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి. కార్లలో ప్రయాణించేవారు సీటుబెల్ట్ పెట్టుకోవాలి. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. డ్రైవింగ్

సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడటం పూర్తిగా మానుకోవాలి. వాహనానికి సంబంధించిన పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలి. మన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాల రక్షణను కూడా బాధ్యతగా భావించాలి.

ప్రజా పాలన జర్నలిస్ట్: మహిళలు, చిన్నారుల భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సీఐ: మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. వారి సమస్యలు, ఫిర్యాదులను సున్నితంగా స్వీకరించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. బాధితులు తమకు ఎదురైన సమస్యలను నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలి. అవసరమైన సందర్భాల్లో తక్షణ సహాయం అందించేందుకు చర్యలు చేపడతాం. మహిళల భద్రత విషయంలో కుటుంబ సభ్యులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి.

ప్రజా పాలన జర్నలిస్ట్: ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు?

సీఐ: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఫోన్‌కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులను నమ్మకూడదు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు ఎవరికీ వెల్లడించకూడదు. ఉద్యోగాలు, బహుమతులు, పెట్టుబడులు, తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయనే పేరుతో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి. అలాగే అధికారిక సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంత త్వరగా స్పందించే అవకాశం ఉంటుంది.

ప్రజా పాలన జర్నలిస్ట్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో పోలీసుల సంబంధాలు ఎలా ఉన్నాయి?

సీఐ: పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండటమే మా ప్రధాన లక్ష్యం. గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, అవసరమైన సందర్భాల్లో సమావేశాల ద్వారా చట్టాలు, భద్రతా చర్యలపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయవచ్చు. సమాచారం అందించే వారి వివరాలను చట్టపరమైన పరిధిలో గోప్యంగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటాం. ప్రజలు, పోలీసులు పరస్పర విశ్వాసంతో పనిచేసినప్పుడే సమాజంలో శాంతిభద్రతలు మరింత బలోపేతమవుతాయి.

ప్రజా పాలన జర్నలిస్ట్: నేరాల నియంత్రణలో ప్రజల సహకారం ఎంతవరకు అవసరం?

సీఐ: నేరాల నియంత్రణలో ప్రజల సహకారం చాలా కీలకం. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపించినప్పుడు ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. అయితే, సరైన నిర్ధారణ లేకుండా ఎవరిపైనా అనుమానాలు వ్యక్తం చేయకూడదు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు వార్తలు, వదంతులను నమ్మకూడదు. చట్టాన్ని గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలి. ప్రజల అప్రమత్తత, పోలీసుల సమన్వయంతో నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చు.

ప్రజా పాలన జర్నలిస్ట్: సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ప్రజల భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

సీఐ: ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన పర్యవేక్షణ చేపడుతున్నాం. అభివృద్ధి పనులు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటాం. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడకుండా, భద్రతకు విఘాతం కలగకుండా పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం.

ప్రజా పాలన జర్నలిస్ట్: మహేశ్వరం ప్రజలకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?

సీఐ: ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత. అదే సమయంలో ప్రజలు కూడా తమ బాధ్యతలను గుర్తించాలి. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. ఏ సమస్య ఎదురైనా పోలీసులను సంప్రదించేందుకు వెనుకాడకూడదు. ప్రజలు, పోలీసులు కలిసి పనిచేస్తే మహేశ్వరాన్ని మరింత ప్రశాంతమైన, సురక్షితమైన ప్రాంతంగా తీర్చిదిద్దవచ్చు.

ప్రజా పాలన జర్నలిస్ట్: ప్రజలకు మీ చివరి సందేశం ఏమిటి?

సీఐ: చట్టాన్ని గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా మన ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చు. నేరాల నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలి. పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. ప్రజల సహకారంతో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేస్తాం.

గురువారం,
అక్టోబర్ 22, 2026
భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

ఎంపీ వద్దిరాజు ఖమ్మంలో 22వతేదీన వామపక్షాలతో కలిసి తలపెట్టిన ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలి రావలసిందిగా బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు

హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ అక్టోబర్ 21: నిరుపేదలకు ఇండ్లు కేటాయించే విషయంలో అధికార పార్టీ వ్యవహరిస్తున్న తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఇందుకు నిరసనగా వామపక్షాలతో కలిసి ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఈనెల 22వతేదీ గురువారం ఉదయం తలపెట్టిన ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో జరిగిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితర నాయకులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులైన నిరుపేదలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టేందుకు వామపక్షాలు కలిసి రావడం అభినందనీయమన్నారు. ఇండ్ల మంజూరు సంబంధించి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 33 రద్దు గురించి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో మాట్లాడి న్యాయపోరాటం చేస్తామన్నారు.ఈ జీవో ద్వారా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తూ,వాటిని మొత్తంగా కాంగ్రెస్ నాయకులతో నింపారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లోకి వలస పోకుండా ఉండేందుకే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసినట్లుగా కనిపిస్తున్నదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో డబుల్ బెడ్ రూం ఇండ్లను గొప్పగా నిర్మించి రాజకీయాలకు అతీతంగా లాటరీ పద్ధతిలో కేటాయించి అర్హులైన ఏ ఒక్కరి కూడా అన్యాయం జరుగకుండా చేశారని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఇప్పటి పాలకులు లాటరీ పద్ధతికి స్వస్తి పలికి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో అసలైన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని విధాలా విఫలం కావడంతో దిక్కుతోచని స్థితిలో బీఆర్ఎస్ బాటపట్టేందుకు సిద్ధంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలను పాలకులు పోలీసుల చేత బెదిరిస్తున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈవిధంగా రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన కొనసాగుతున్నదని, జిల్లాలోని పేదలకు మేలు చేయడంలో ముగ్గురు మంత్రులు పూర్తిగా విఫలం చెందారని ఆయన విమర్శించారు.ఇండ్ల కేటాయింపులో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగకుండా, కాంగ్రెస్ వారితో నింపిన ఇందిరమ్మ కమిటీల రద్దు కోసం ఖమ్మం కలెక్టరేట్ వద్ద గురువారం ఉదయం (రేపు, 22వతేదీ)నిర్వహించే ధర్నాకు గులాబీ జెండాలు చేతబూని పెద్ద సంఖ్యలో తరలి రావలసిందిగా ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు పగడాల నాగరాజు, బెల్లం వేణు,ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన: ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలకు వెలకట్టలేమని పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ నారాయణ రెడ్డి అన్నారు. అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది భారత పోలీసు సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నారాయణ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది సేవలను గుర్తుచేసుకోవడం, వారి కుటుంబాలకు గౌరవం ఇవ్వడం, పోలీసు వ్యవస్థలో సేవాభావాన్ని బలోపేతం చేయడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు ప్రశాంతంగా నిద్రపోవడానికి పోలీసులు పండుగలు, అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు, నేరాల నియంత్రణ వంటి సందర్భాల్లో నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ వ్యక్తిగత సంతోషాలను పక్కనపెట్టి సమాజ భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్న పోలీసుల సేవలను ప్రజలు గుర్తించాలని కోరారు. పోలీసుల విధులు కేవలం నేరస్తులను పట్టుకోవడం, కేసుల దర్యాప్తుకే పరిమితం కావని నారాయణ రెడ్డి తెలిపారు. ప్రజల్లో భద్రతా భావం పెంపొందించడం, బాధితులకు అండగా నిలవడం, మహిళలు, చిన్నారులు, వృద్ధుల రక్షణ, రోడ్డు భద్రతపై అవగాహన, సైబర్ నేరాలపై హెచ్చరికలు వంటి అనేక బాధ్యతలను పోలీసులు నిర్వర్తిస్తున్నారని వివరించారు. ప్రజలు పోలీసులకు సహకరించినప్పుడే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని అన్నారు. అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలు చేసిన త్యాగాలను కూడా సమాజం గుర్తించి గౌరవించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి సామాజిక బాధ్యత ఉందని నారాయణ రెడ్డి అన్నారు. చట్టాలను గౌరవించడం, నేరాలపై సమాచారాన్ని పోలీసులకు అందించడం, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకపోవడం ద్వారా ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు, పోలీసులు పరస్పర సహకారంతో ముందుకు సాగితే ప్రశాంతమైన, సురక్షితమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు.

ప్రజల రక్షణే ధ్యేయం.. విధి నిర్వహణే కర్తవ్యం!

- **పోలీసు అమరవీరుల త్యాగాలు జాతికి స్ఫూర్తిదాయకం**

నార్సింగ్ ఎస్‌హెచ్‌ఓ డి. విష్ణువర్ధన్‌రెడ్డి

నార్సింగ్: ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించడమే పోలీసు శాఖ ప్రధాన కర్తవ్యమని నార్సింగ్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ డి. విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని, వారి త్యాగాలు పోలీసు శాఖకు నిరంతర స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడం, నేరాలను అరికట్టడం, బాధితులకు అండగా నిలవడం పోలీసుల ప్రధాన బాధ్యతలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతోకీలకమని, అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజలకు సేవలందిస్తూ ప్రశాంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను ఆచరణలో పెట్టడం, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిస్వార్థంగా సేవలందించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని ఎస్‌హెచ్‌ఓ డి. విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

చిన్న వయసులోనే ఎముకల బలంపై శ్రద్ధ.. ఆస్టియోపోరోసిస్ ముప్పును తగ్గించుకోండిలా..

ఆస్టియోపోరోసిస్ (ఎముకల సాంద్రత తగ్గి బలహీనపడే వ్యాధి) కారణంగా ఎముకలు బలాన్ని కోల్పోయి, చిన్న దెబ్బలకే విరిగిపోయే ప్రమాదం పెరుగుతుంది. వయసు పెరిగే కొద్దీ ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశ దాటిన మహిళల్లో ఈ ముప్పు అధికంగా కనిపిస్తుంది.

చిన్న వయసులో జాగ్రత్తలు అవసరం..

వృద్ధాప్యంలో ఎముకల ఆరోగ్యం ఎలా ఉంటుందనేది చిన్న వయసులో మనం తీసుకునే జాగ్రత్తలపైనా ఆధారపడి ఉంటుంది. సాధారణంగా 20 నుంచి 30 ఏళ్ల మధ్య శరీరం గరిష్ఠ ఎముక ద్రవ్యరాశిని అభివృద్ధి చేసుకుంటుంది. ఈ వయసులో శారీరకంగా చురుకుగా ఉండి, క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారిలో ఎముకల బలం మెరుగ్గా ఉంటుంది. వయసు పెరిగేకొద్దీ ఎముకల సాంద్రత క్రమంగా తగ్గినా, చిన్న వయసులో ఏర్పడిన ఈ అదనపు బలం కొంతవరకు రక్షణగా నిలుస్తుంది. ఎముకల ద్రవ్యరాశిని పెంచడంలో, దాన్ని కాపాడుకోవడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుంది. చురుకైన నడక, పరుగెత్తడం, శరీర బరువును ఎముకలు భరించేలా చేసే తగిన శారీరక కార్యకలాపాలు ఎముకల నిర్మాణాన్ని ప్రేరేపిస్తాయి.

ప్రజల ప్రాణ రక్షణే పరమావధి..

దేశ సేవలో పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

- **అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు మేడిపల్లి ఎస్‌హెచ్‌ఓ డి. జలంధర్ రెడ్డి శుభాకాంక్షలు**

భవిష్యత్ ప్రజాపాలన మహేశ్వరం, రంగారెడ్డి జిల్లా: ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివని రంగారెడ్డి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ డి. జలంధర్ రెడ్డి పేర్కొన్నారు. అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం కోసం, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రజల భద్రత కోసం నిరంతర సేవలు

పోలీసులు ఎండా, వానా, పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రజల రక్షణ కోసం విధులు నిర్వహిస్తారని డి. జలంధర్ రెడ్డి పేర్కొన్నారు. పండుగలు, వేడుకలు, అత్యవసర పరిస్థితుల్లో తమ వ్యక్తిగత సంతోషాలను పక్కనపెట్టి ప్రజలకు భద్రత కల్పిస్తారని తెలిపారు. నేరాల నియంత్రణ, మహిళలు, చిన్నారుల రక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, బాధితులకు న్యాయం అందించడం వంటి అనేక బాధ్యతలను పోలీసులు నిర్వర్తిస్తున్నారని వివరించారు. ప్రజలు ప్రశాంతంగా జీవించడానికి పోలీసుల అప్రమత్తత, కర్తవ్యనిష్ఠ ఎంతో అవసరమని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలకు ప్రమాదం ఎదురైనా ప్రజలను కాపాడేందుకు ముందుకు సాగే పోలీసుల ధైర్యసాహసాలు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.

అక్టోబర్ 21.. అమరవీరులకు ఘన నివాళి

1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది భారత పోలీసు సిబ్బంది త్యాగాలకు గుర్తుగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి ఈ సందర్భంగా నివాళులర్పిస్తారు. అమరవీరుల త్యాగం కేవలం పోలీసు శాఖకే కాకుండా యావత్ సమాజానికి స్ఫూర్తిదాయకమని డి. జలంధర్ రెడ్డి పేర్కొన్నారు. వారి సేవలను గుర్తుచేసుకోవడం ద్వారా యువతలో దేశభక్తి, క్రమశిక్షణ,

సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందుతాయని తెలిపారు.

అమరవీరుల కుటుంబాలకు అండగా నిలవాలి

ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించిన ప్రతి పోలీసు అమరవీరుడి వెనుక ఒక కుటుంబం, ఎన్నో ఆశలు, ఎన్నో కలలు ఉంటాయని పేర్కొన్నారు. తమ కుటుంబ సభ్యుడు విధులు ముగించుకొని తిరిగి వస్తాడని ఎదురుచూసే కుటుంబాలకు అమరవీరుల త్యాగం తీరని లోటని అన్నారు. అలాంటి కుటుంబాలను గౌరవించడం, వారికి అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

పోలీసులకు ప్రజల సహకారం ఎంతో ముఖ్యం

నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం కీలకమని ఎస్‌హెచ్‌ఓ డి. జలంధర్ రెడ్డి తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ధృవీకరించని వార్తలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయకూడదని కోరారు. పోలీసులు, ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే సురక్షితమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

అమరవీరుల త్యాగాలే భావితరాలకు స్ఫూర్తి

పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని డి. జలంధర్ రెడ్డి పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులందరికీ ఘన నివాళులర్పిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, వారి ధైర్యం, కర్తవ్యనిష్ఠ, సేవాభావం సమాజానికి శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజల ప్రాణ రక్షణే పరమావధి.. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

- **పోలీసు అమరవీరుల త్యాగాలకు వెలకట్టలేం**
- **అమరవీరుల స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు..**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఏసీపీ ఎస్. జానకి రెడ్డి శుభాకాంక్షలు

భవిష్యత్ ప్రజాపాలన మహేశ్వరం, రంగారెడ్డి జిల్లా: దేశ రక్షణ కోసం, ప్రజల ప్రాణాలను కాపాడటం కోసం, సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడం కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలకు వెలకట్టలేమని మహేశ్వరం డివిజన్ ఏసీపీ ఎస్. జానకి రెడ్డి అన్నారు. అక్టోబర్ 21న నిర్వహించే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ప్రశాంత జీవనం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన అమరవీరుల సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు, మహిళలు, చిన్నారులు భద్రంగా ఉండేందుకు, నేరాలను అరికట్టి సమాజంలో చట్టబద్ధమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ఎన్నో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రజలకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని వివరించారు. అమరవీరులు చూపిన ధైర్యసాహసాలు, క్రమశిక్షణ, అంకితభావం నేటి పోలీసు సిబ్బందికి మార్గదర్శకమని అన్నారు.

ప్రాణత్యాగాల వెనుక ప్రజల భద్రతే లక్ష్యం

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం కేవలం నివాళులర్పించే కార్యక్రమం మాత్రమే కాదని, ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీరుల సేవలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాల్సిన సందర్భమని ఏసీపీ ఎస్. జానకి రెడ్డి పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేమని, వారి సేవలకు సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎన్నో త్యాగాలు చేస్తున్నారని, పండుగలు, పర్వదినాలు, ప్రత్యేక సందర్భాల్లో కూడా కుటుంబాలకు దూరంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఎండ, వాన, రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రజల రక్షణకు ప్రాధాన్యతనిస్తూ పనిచేయడం పోలీసు శాఖ ప్రత్యేకత అని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగస్ఫూర్తిని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ఆదర్శంగా తీసుకొని నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు.

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల కీలక పాత్ర

సమాజంలో శాంతిభద్రతలను కాపాడటం, నేరాలను నియంత్రించడం, బాధితులకు న్యాయం అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యతలని ఏసీపీ తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా పోలీసులను సంప్రదించాలని, ఫిర్యాదులపై చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు భద్రతపై నమ్మకం కల్పించడం, నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం వంటి అంశాల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ప్రజలు, పోలీసులు పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే నేరాలను సమర్థవంతంగా నియంత్రించ గలమని అన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని, చట్టాన్ని చేతుల్లోకి



తీసుకోకుండా సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు.

మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత

మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో పోలీసు శాఖ ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని ఏసీపీ ఎస్. జానకి రెడ్డి తెలిపారు. మహిళలపై వేధింపులు, చిన్నారుల పట్ల అనుచిత ప్రవర్తన, బెదిరింపులు వంటి ఘటనలను నిర్లక్ష్యం చేయకూడదని పేర్కొన్నారు. బాధితులు భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని, కుటుంబ సభ్యులు కూడా వారికి ధైర్యం కల్పించాలని సూచించారు. చిన్నారులకు వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించడం, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండేలా తల్లిదండ్రులు సూచనలు చేయడం అవసరమని తెలిపారు. మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రస్తుత సాంకేతిక యుగంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని ఏసీపీ పేర్కొన్నారు. బ్యాంకు అధికారులు, ప్రభుత్వ అధికారులమని చెప్పి ఫోన్ చేసే వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించకూడదని సూచించారు. తెలియని లింకులను తెరవడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, అత్యాశతో ఆన్‌లైన్ పెట్టుబడులు పెట్టడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులకు గురిచేసే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెరిగినప్పుడే ఇలాంటి మోసాలను అరికట్టడం సాధ్యమవుతుందని అన్నారు.

రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఏసీపీ ఎస్. జానకి రెడ్డి సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్ల విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా వంటి అవసరమైన పత్రాలను కలిగి ఉండాలని, రహదారులపై పాదచారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.

యువతలో సేవాభావం, దేశభక్తి పెంపొందించాలి

యువత దేశ భవిష్యత్తు అని, వారు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఏసీపీ అన్నారు. మత్తు పదార్థాలు, చెడు అలవాట్లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ విద్య, ఉద్యోగాలు, క్రీడలు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. పోలీసు అమరవీరుల జీవితగాథలను తెలుసుకోవడం ద్వారా యువతలో దేశభక్తి, సేవాభావం, సమాజం పట్ల బాధ్యత పెరుగుతాయని తెలిపారు. ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆదర్శాలను యువత తమ జీవితాల్లో అనుసరించాలని, ఇతరుల హక్కులను గౌరవిస్తూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

అమరవీరుల కుటుంబాల త్యాగాలను గౌరవించాలి

ప్రజల భద్రత కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల కుటుంబాలు చేసిన త్యాగాలను సమాజం ఎప్పటికీ మర్చిపోకూడదని ఏసీపీ ఎస్. జానకి రెడ్డి అన్నారు. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధను భరిస్తూనే దేశం కోసం వారు చేసిన త్యాగం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు సమాజం గౌరవం, అండదండలు అందించాలని సూచించారు. వారి జీవితగాథలు, సేవలు, ధైర్యసాహసాలను భావితరాలకు తెలియజేయడం ద్వారా దేశభక్తి, కర్తవ్యనిష్ఠ, ప్రజాసేవ పట్ల గౌరవం పెంపొందించవచ్చని తెలిపారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

అమరవీరుల ఆశయాల సాధనే నిజమైన నివాళి

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఏసీపీ ఎస్. జానకి రెడ్డి పిలుపునిచ్చారు. పోలీసు శాఖ ప్రజల రక్షణ కోసం నిరంతరం పనిచేస్తుందని, ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం, వారి ఆశయాలను కొనసాగించడం, ప్రజలకు భద్రత కల్పించడం, బాధితులకు అండగా నిలవడం ద్వారానే వారికి నిజమైన నివాళి అర్పించగలమని తెలిపారు. శాంతియుత సమాజ నిర్మాణానికి పోలీసులతో పాటు ప్రతి పౌరుడి సహకారం అవసరమని పేర్కొన్నారు.

ప్రజల భద్రతే లక్ష్యం.. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

- **పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం**
- **తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పోలీసు అమరవీరుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బాలాపూర్ ఎస్‌హెచ్‌ఓ జి. నాగరాజు**

హైద్రాబాద్: ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పిస్తూ సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని బాలాపూర్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి. నాగరాజు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన వీరుల సేవలు దేశ ప్రజలకు నిరంతరం స్ఫూర్తినిస్తాయని అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

అమరవీరుల త్యాగమే పోలీసు వ్యవస్థకు స్ఫూర్తి

దేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని జి. నాగరాజు తెలిపారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదురైనా ప్రజలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల త్యాగాలు కేవలం పోలీసు శాఖకే పరిమితం కావని, దేశ భద్రతను, ప్రజాస్వామ్య వ్యవస్థను, సమాజంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు వారు చేసిన సేవలకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

Balapur Police Station

Station House Officer (SHO)
G. Nagaraju

శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతర కృషి

బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడేందుకు, ప్రజలకు భద్రత కల్పించేందుకు పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని ఎస్‌హెచ్‌ఓ జి. నాగరాజు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసులను సంప్రదించి సహాయం పొందవచ్చని సూచించారు. నేరాల నియంత్రణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. శాంతియుత వాతావరణం నెలకొన్నప్పుడే ప్రజలు ప్రశాంతంగా జీవించగలరని, వ్యాపారాలు, విద్యా కార్యక్రమాలు, రోజువారీ కార్యకలాపాలు సజావుగా సాగుతాయని పేర్కొన్నారు. అందుకే శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. చట్టాలను గౌరవించడం, ఇతరుల హక్కులను పరిరక్షించడం, సామాజిక బాధ్యతతో వ్యవహరించడం ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు.

ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్

పోలీసు శాఖ ప్రజలకు అండగా ఉంటుందని, బాధితులకు న్యాయం అందించేందుకు చట్ట పరిధిలో అవసరమైన చర్యలు తీసుకుంటుందని జి. నాగరాజు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీసుల పట్ల నమ్మకం పెంపొందించుకోవడంతో పాటు, నేరాల నివారణకు ప్రజలు సహకరించాలని కోరారు. యువత చెడు అలవాట్లకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై శ్రద్ధ చూపాలని సూచించారు. సమాజంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అమరవీరుల ఆశయాల సాధనే నిజమైన నివాళి

పోలీసు అమరవీరులను స్మరించుకోవడం అంటే వారి చిత్రపటాలకు నివాళులు అర్పించడం మాత్రమే కాదని, వారు ప్రాణత్యాగం చేసిన ప్రజాసేవా మార్గంలో నిబద్ధతతో ముందుకు సాగడమే నిజమైన నివాళి అని జి. నాగరాజు పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం విధులు నిర్వహించే ప్రతి పోలీసు సిబ్బంది సేవలను గుర్తించాలని, వారి త్యాగాల విలువను భావితరాలకు తెలియజేయాలని అన్నారు. "ప్రజల భద్రత కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం. వారి త్యాగాలు మాకు నిరంతర స్ఫూర్తి. ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతిభద్రతలను కాపాడడం, బాధితులకు అండగా నిలవడం మా బాధ్యత. పోలీసు శాఖకు ప్రజల సహకారం తోడైతే నేరాలను అరికట్టి, ప్రశాంతమైన సమాజాన్ని నిర్మించగలం" అని ఎస్‌హెచ్‌ఓ జి. నాగరాజు సందేశమిచ్చారు. ఈ పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆయన మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ, శాంతి సామరస్యాలతో కూడిన సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

బుల్కాపురం సమీపంలో రోడ్డు ప్రమాదం..



- **15 నుంచి 20 గొర్రెలు మృతి చెందినట్లు సమాచారం!**

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి రంగయ్య గారి శ్రీనివాస్ అక్టోబర్ 21 చేవెళ్ల నియోజకవర్గ : హైదరాబాద్ రోడ్డు నుంచి శంకర్‌పల్లి మీదుగా వెళ్లే మార్గంలో బుల్కాపురం కాళీమాత ఆలయం సమీపంలో ఫార్చ్యూనర్ టిఎస్ 07 జేకే 5558 కారు గొర్రెలను ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో సుమారు 15 నుంచి 20 గొర్రెలు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ప్రమాదానికి కారణమైనట్లు భావిస్తున్న ఫార్చ్యూనర్ కారు స్థానిక గ్రామానికి చెందినదిగా గుర్తించినట్లు తెలుస్తోంది. కారు అత్యంత వేగంగా వచ్చిందని, డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని సమాచారం. అయితే కారు వేగం, డ్రైవర్ మద్యం సేవించిన విషయం, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నట్లు సమాచారం. ప్రమాదంలో మృతి చెందిన గొర్రెల సంఖ్య, వాహనం వివరాలు, ప్రమాదానికి గల అసలు కారణాలపై పోలీసుల విచారణ అనంతరం మరిన్ని వివరాలు వెల్లడికానున్నాయి.

బాలాజీ తండాలో పండుగ సంబరాల్లో జన్మదిన వేడుక

- **సర్పంచ్ సరితా-మహేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, (డప్పులు) బహుమతులు దసరా వేళ డోలు వితరణతో ఆకట్టుకున్న సర్పంచ్**
- **జన్మదిన వేడుకల్లో సందడి చేసిన బాలాజీ తండా**

చింతపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్దు : చింతపల్లి మండలం బాలాజీ తండా గ్రామ పంచాయతీలో దసరా పండుగ సందర్భంగా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ రామావత్ సరితా-మహేష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.

కేక్ కటింగ్ తో వేడుకలు:

గ్రామానికి చెందిన సీతారాం, దినేష్ మరియు డాక్టర్ రఘురాం నాయక్‌ల జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సరితా-మహేష్ దంపతులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పండుగ బహుమతిగా డప్పులు(డోలు) అందజేశారు. అదే విధంగా గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు గ్రామంలోని గుడి తండా వాసులకు, కళాకారులకు సర్పంచ్ పేరుతో ముద్రించిన ప్రత్యేక డోళ్లను (డప్పులు) బహుమతిగా పంపిణీ చేశారు. గ్రామ పెద్దలకు డోళ్లను అందజేసి వారి సంప్రదాయానికి అండగా నిలిచారు. పండుగ సందర్భంగా ఇలా జన్మదిన వేడుకలు నిర్వహించి, బహుమతులు పంచడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టంగుటూరులో అంగరంగ వైభవంగా అమ్మవారి నిమజ్జన వేడుకలు

- **అమ్మవారి మాలధారుల భక్తి సందడి.. పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ల మధ్య వైభవంగా ఊరేగింపు**
- **తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**
- **అమ్మవారి మాలలు ధరించి పూజల్లో పాల్గొన్న భక్తులు**
- **పోలీసుల పర్యవేక్షణలో ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు**

భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి । రంగయ్య గారి శ్రీనివాస్ । అక్టోబర్ 21 । చేవెళ్ల నియోజకవర్గం : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జన వేడుకలను గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, పలువురు భక్తులు అమ్మవారి మాలలు ధరించి నియమనిష్ఠలతో పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారిని పూలమాలలు, వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజల అనంతరం గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, భజనలు, భక్తుల జయజయధ్వానాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ ఆచారాల్లో భాగంగా కళ్లసాకల కార్యక్రమం నిర్వహించడంతో గ్రామంలోని వీధులన్నీ పండుగ వాతావరణంతో సందడిగా మారాయి. గ్రామ పురోహితుడు దినేష్ పంతులు సమక్షంలో పూజా కార్యక్రమాలు భక్తిపూర్వకంగా జరిగాయి. నవరాత్రుల సందర్భంగా పూజించిన కలశాలు, పూజా సామగ్రిని సంప్రదాయం ప్రకారం వేలంపాటలో ఉంచగా, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని వాటిని దక్కించుకున్నారు. పూజా కలశాలను భక్తితో సొంతం చేసుకోవడం అమ్మవారిపై గ్రామస్థులకు ఉన్న విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. గ్రామ పెద్దలు, యువకులు, యువతీ యువకులు, నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చారు. నిమజ్జన ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ఆటంకాలు చోటుచేసుకోకుండా పోలీసులు పర్యవేక్షణ చేపట్టి, వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు సహకరించారు. పోలీసుల పర్యవేక్షణతో పాటు గ్రామస్థుల సమన్వయం ఉత్సవాలు సజావుగా నిర్వహించేందుకు దోహదపడింది. నవరాత్రుల తొమ్మిది

రోజులపాటు అమ్మవారికి పూజలు నిర్వహించి, చివరి రోజు ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం గ్రామస్థుల ఐకమత్యాన్ని చాటిచెప్పింది. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు ప్రార్థించారు. భక్తి గీతాలు, డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, మాలధారుల ఆధ్యాత్మిక సందడితో టంగుటూరులో అమ్మవారి నిమజ్జన వేడుకలు కన్నులపండువగా ముగిశాయి.

అమరవీరుల త్యాగఫలమే నేటి పోలీసు వ్యవస్థకు స్ఫూర్తి!

- **ప్రజల ప్రాణ రక్షణే పరమావధి.. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం**
- **విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.. ప్రజలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా అమనగల్ పోలీసులు**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన: ప్రజల ప్రాణాలను కాపాడటం, సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం.. ఇవే పోలీసు శాఖ ప్రధాన బాధ్యతలు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయని పోలీసు అమరవీరుల త్యాగాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. అక్టోబర్ 21న నిర్వహించే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజలకు రక్షణ కల్పించే క్రమంలో ప్రాణత్యాగం చేసిన వీరుల స్ఫూర్తితో నేటి పోలీసు సిబ్బంది మరింత అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మహిళలు, చిన్నారుల భద్రత, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్ నేరాలపై అవగాహన, మత్తు పదార్థాల నివారణ, ప్రజల సమస్యలకు తక్షణ స్పందన వంటి అంశాల్లో పోలీసుల పాత్ర ఎంతో కీలకం. అమనగల్ మండల పరిధిలో ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీసుల బాధ్యతలు, అమరవీరుల త్యాగాల ప్రాముఖ్యత, ప్రజలు పోలీసులకు సహకరించాల్సిన ఆవశ్యకతపై ఎస్‌హెచ్‌ఓ ఎస్. వెంకటేశ్వర్లుతో ప్రజాపాలన జర్నలిస్ట్ నిర్వహించిన ప్రత్యేక స్టోరీ కం ఇంటర్వ్యూ.

ప్రజాపాలన జర్నలిస్ట్: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21న నిర్వహించుకోవడం వెనుక ఉన్న ప్రాముఖ్యత ఏమిటి?

సీఐ: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం అనేది విధి నిర్వహణలో ప్రజల ప్రాణాలను, దేశ భద్రతను కాపాడేందుకు ప్రాణత్యాగం చేసిన పోలీసు వీరులను స్మరించుకునే పవిత్రమైన రోజు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారత పోలీసు సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ఈ రోజును పాటిస్తున్నాం. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ నివాళు లర్పిస్తున్నాం. వారి త్యాగం ప్రతి పోలీసు అధికారికి స్ఫూర్తి. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందుకు సాగడమే అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి.

ప్రజాపాలన జర్నలిస్ట్: అమరవీరుల త్యాగాలు ప్రస్తుత పోలీసు సిబ్బందికి ఎలాంటి స్ఫూర్తిని అందిస్తున్నాయి?

